**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 02.10.2023** **సమయం: 1310 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1. రాష్ట్రంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు ప్రజలు ఆయన స్మృతికి ఘనంగా నివాళ్లర్పిస్తున్నారు.**

**2.వివిధ ప్రాంతాలలో గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను, ఆయన బోధనలను స్మరించుకుంటున్నారు.**

**3.సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఐటీ టవర్ ను మంత్రి తారక రామారావు ఈ రోజు ప్రారంభించారు.**

**4.సికింద్రాబాద్-సిద్దిపేట మధ్య రేపటి నుంచి రెండు ప్యాసింజర్ రైళ్లు ప్రారంభమవుతాయి.**

గాంధీ

-జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు ప్రజలు ఆయన స్మృతికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను, ఆయన బోధనలను స్మరించు కుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గాంధీజీ కి నివాళులర్పిస్తూ. దేశానికి గాంధీజీ చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు, విజయాల స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రగతి ప్ర స్థానంలో ఇమిడి ఉందని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతిరూపాలుగా నిలిచాయని ముఖ్యమంత్రి అన్నారు. కాగా..ఈ రోజు

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు కూడా ప్రజలు నివాళులు అర్పిస్తున్నారు.

--డెస్క్

గాంధీ- జిల్లాలు

-నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, ఎమ్మెల్యే కంచర్ల భూపల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ శరత్ పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జనగామ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి  మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున  పూలమాల వేసి నివాళులు అర్పించారు.

-- కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

-ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, అశ్వారావు పేటలో ఎమ్మెల్యే ఎం.నాగేశ్వర్ రావు గాంధీజికీ నివాళులు అర్పించారు. హన్మకొండలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

--పీటీసీ/స్ట్రింగర్స్

వరంగల్ - గాంధీ

-వరంగల్ లోకాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు గాంధీ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్‌లోని ఆయన విగ్రహం ఎదుట  పి.హెచ్.డి అడ్మిషన్ల అవకతవకలపై  నిరసన చేపట్టగా,  అది ఉద్రిక్తతకు దారి తీసింది. 11 గంటలలోగా వీసీ, రిజిస్ట్రార్ స్పందించకపోతే

12 గంటలకు ఆత్మార్పణకు పాల్పడుతామని విద్యార్థులు హెచ్చరించారు. అయితే ఆత్మార్పణ చేసుకునేందుకు వచ్చిన విద్యార్థులను తరలించేందుకు పోలీసులు యత్నించారు. ఆ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. గాంధీ విగ్రహం దగ్గర ఇనుప సంకెళ్లతో విద్యార్థులు తమను తాము బంధించుకున్నారు. దీంతో కట్టర్లతో ఇనుప సంకెళ్లు తెంచి విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు.

--(PTC)

పీఎం టర్మరిక్

-ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న మహబూబ్ నగర్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి పసుపు బోర్డును ప్రకటించడం పట్ల నిజామాబాద్ ఎం.పి ధర్మపురి అర్వింద్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రికి కృతజతలు తెలుపుతూ ట్వీట్ చేశారు. అర్వింద్ ట్వీట్ పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ రీ ట్వీట్ చేస్తూ..పసుపు రైతులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని తెలిపారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా పసుపు రైతుల సామర్థ్యాన్ని సరిగ్గా వినియోగించుకోవడం, వారికి తగిన మద్ధతు అందించడం తమ లక్ష్యమని చెప్పారు.

- ట్విట్టర్

ట్రైబల్ యూనివర్సిటీ బైట్

-ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించడం పట్ల తెలుగు విశ్వవిద్యాలయం-వరంగల్ జానపద విజాన పీఠం ఇంచార్జ్ పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్

--పీటీసీ,

కేటీఆర్ సూర్యాపేట

-ఐటీ పురపాలక శాఖ మంత్రి తారక రామారావు మంత్రి సూర్యపేట జిల్లా కేంద్రంలో పలు అభవృద్ధి కార్యక్రమాల్లొ పాల్గొంటున్నారు. 535కోట్ల రూపాయలు ఖర్చయ్యే అబివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సావాలు చేశారు. ఐటీని ద్వితియ శ్రేణి పట్టణాలను విస్తరించే కార్యక్రమాల్ల బాగంగా సూర్యపేటలో నెలకొల్పిన ఐటీ టవర్ను కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ కంపెనీల ప్రతినిధులతో, ఉద్యోగులతొ మంత్రి ముచ్చటించారు. ఐటీ హబ్ లో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులుఅర్పించారు. మరో మంత్రి జగదీష్ రెడ్డి ,లింగయ్య గౌడ్ లు పాల్గొన్నారు. అమృత్ -2 .0 లో బాగంగా నిర్మించిన మురుగు నీటి శుద్ధి ప్లాంటును, ఎస్టీపీ, ఎఫ్ టీపీ ప్లాంట్లను కూడా మంత్రి తారక రామారావు ప్రారంభించారు.

--స్ట్రింగర్

మేరీ మాటీ మేరా దేశ్ - అదిలాబాద్

మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమం కింద ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మట్టి తో పాటు రకరకాల విత్తనాలను కూడా ఢిల్లీకి తీసుకు వెడతామని జిల్లా నెహ్రు యువ కెంద్ర అధికారి సుశీల్ భట్ ఆకాశవాణి కి చెప్పారు..

BYTE

--పీటీసీ

సిద్దిపేట రైలు

-సికింద్రాబాద్-సిద్దిపేట మధ్య రేపటి నుంచి రెండు ప్యాసింజర్ రైళ్లు ప్రారంభమవుతున్నాయి. సిద్దిపేట లో ఉదయం 6 గంటల 45 నిమిషాలకు బయలుదేరి

10-15కు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి సికింద్రాబాద్ లో 10.35కు బయలుదేరి మధ్యాహ్నం 1.45కు సిద్దిపేట చేరుకుంటుంది. అలాగే సిద్ధిపేటలో మధ్యాహ్నం 2 గంటల 5 నిమిషాలకు బయలుదేరి సాయంత్రం 5 గంటల 10 నిమిషాలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి సికింద్రాబాద్ లో 5 గంటల 45 నిమిషాలకు బయలుదేరి సిద్దిపేట చేరుకుంటుంది.

--ప్రెస్ నోట్

నిరంజన్ రెడ్డి

-మినీ లిఫ్టుల నిర్మాణం ద్వారా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు నీరందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో మంత్రి నిరంజన్ రెడ్డి పర్యటించారు.గాంధీ జయంతి సందర్భంగా పెద్దమందడి మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు.మండల కేంద్రంతో పాటు జగతపల్లి,మణిగిల్ల,గ్రామాలలో పూర్తి అయిన అంతర్గత రహదారులను ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ,ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

--(PTC)

కోదండరాం

-ఉద్యోగ నియామకాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తీవ్రంగా విమర్శించారు. టీఎస్ పీఎస్ సీ తీరును నిరసిస్తూ..ఈ నెల 14న సడక్ బంద్ చేపడతామని ఆయన చెప్పారు. టీఎస్ పీఎస్సీ ప్రక్షాళన పై హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కాగా..సడక్ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది.

డెస్క్

లాయర్స్

-హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో"రాజ్యాంగం-ప్రజలమైన మేము" పేరుతో సదస్సు జరిగింది. 'రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణం పునఃపరిశీలన' అనే అంశంపై రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ, న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల విధులు, పరిమితులు, అధికారాల గురించి రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించినట్లు తెలిపారు.పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభలు పౌరులకు ప్రయోజనకరమైన చట్టాలను రూపొందించాల్సి ఉందని, చట్టసభలు రూపొందించే చట్టాలు ప్రజల మనోభావాలను కించపరిచేట్లు ఉంటే న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఒడిశా హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్, ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ టి.రజని, రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ కూడా ప్రసంగించారు.

--(DESK)

ఆర్ టి సి

బతుకమ్మ , దసరా పండగలకు ప్రయాణీకుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఐదు వేలకు పైగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 13 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ చార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్,లతో పాటు రద్దీ ఎక్కువగా ఉండే కేపీఎచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్‌రోడ్డు, దిల్‌సుఖ్‌నగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని ఆర్ టి సి తెలిపింది. --(PN)